నేడు ముగ్గుల పోటీలు

బండ్లగూడ, జనవరి 12: రాజేంద్రనగర్‌లోని వేంకటేశ్వర దేవాలయం ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు డివిజన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు కవిత, స్వప్నరెడ్డిలు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ముఖ్య అతిథుధులుగా వైద్యనిపుణులు డాక్టర్ అమరేందర్, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్‌లు హాజరుకానున్నారన్నారు. అధిక సంఖ్యలో మహిళలు, యువతులు, చిన్నారులు ఈ పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

బీఆర్ఎస్ హయాంలో కులవృత్తులకు ప్రోత్సాహం

చిక్కడపల్లి, జనవరి 12: గత బీఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రులతో పాటు కుల వృత్తులకు ఎంతో ప్రోత్సాహం అందించిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను పట్టించు కోవడం లేదని విమర్శించారు. గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ గంగపు సంఘం 14 వార్షికోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షుడు కైరం కొండ నర్సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, గౌరవ అధ్యక్షుడు నాగుల ప్రకాశ్ బెస్త, కార్యనిర్వాహణ అధ్యక్షుడు పూసరాజు బెస్త, ప్రధాన కార్యదర్శి దేవయ్య, వంశీకృష్ణ, కాశమేనిన నవీన్, సలహాదారులు కొమ్ము సంగయ్య, సురేశ్, నవీన్, పెంటం చందు, కొమ్ము నవీన్, కొమ్ము ప్రవీణ్, బిజ్జి ధనుంజయ్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లు మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయి

బాలానగర్, జనవరి 12 : ఓపెన్ జిమ్‌లు మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పీవీ ఎన్‌క్లేవ్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కాలనీవాసులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామాలు చేసినట్లు అవుతుందన్నారు. ఓపెన్ జిమ్‌ల ద్వారా కాలనీవాసులందరూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలన్నదే తమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో పీవీ ఎన్ క్లేవ్ అడ్వైజర్స్ వేణుగోపాల్, నారాయణరావు, అధ్యక్షులు జగదీశ్, ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్, సెక్రటరీ కేవీ కృష్ణ, జాయింట్ సెక్రటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరాంఘర్ చౌరస్తాలో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు, మరోపక్క వచ్చిన బస్సును ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

సరిపడని బస్సులు-తప్పని తిప్పలు

సంక్రాంతి పండుగకు సొంతూర్లకు పయనమైన ప్రజలు

రద్దీగా మారిన బస్టాండ్‌లు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నగర వాసులు తమ సొంత గ్రామాల్లో కుటుంబ సభ్యులతో పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున తమ సొంత గ్రామాలకు పయనమవుతున్నారు. ప్రయాణికుల రాకతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా బస్‌స్టాప్ కిక్కిరిసిపోయింది. పాఠశాలలు, కాలేజీలకు పండుగ సెలవులు రావడంతో పల్లెల్లో ఉన్న కుటుంబ సభ్యులతో గడపడానికి పయనమయ్యారు. దీంతో బస్‌స్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ అదనపు బస్సులను నడుపుతున్నా బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు రోడ్లపైనే పడిగాపులు కాస్తున్నారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి కర్నూల్, మహబూబ్‌నగర్, తిరుపతి, షాద్‌నగర్, గద్వాల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఉదయమే చేరుకోవడంతో రద్దీతో నిండిపోయింది.

ప్రైవేట్ ఆపరేటర్ల దోపిడీ

నగరం నుంచి తమ ఊళ్లకు వెళ్లేందుకు ప్రజలు అధిక సంఖ్యలో ఆరాంఘర్ చౌరస్తాకు చేరుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేట్ బస్సులు, కార్ల డ్రైవర్లు ప్రయాణికుల నుంచి సాధారణ చార్జీలకన్నా నాలుగు, ఐదు రెట్లు ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారు. తమ సొంత ఊరికి వెళ్లేందుకు ప్రజలు ఆసక్తి చూపుడుతుండడంతో ప్రైవేటు వాహనదారులు వీటిని ఆసరాగా చేసుకొని తమ దోపిడీని యధేచ్ఛగా సాగిస్తున్నారు.

– మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 12

ఆకాశమే హద్దుగా..!

పతంగుల పండుగలో మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సందడి చేశారు. ఆదివారం సంక్రాంతి వేడుకల్లో ఆయన తన కుమారుడు సాయికిరణ్ యాదవ్, మనవళ్లు, మనవరాలితో కలిసి కైట్ ఫెస్టివల్ జరుపుకున్నారు.

ఇంటర్నేషనల్ సెంటర్‌లో : సరదాల సంక్రాంతి పర్వదిన వేడుకల్లో కేరింతల నడుమ పతంగుల పండుగనుజూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ లో ఘనంగా జరిగాయి. రివ్వు రివ్వున ఎగిరే రంగు రంగుల పతంగులత ఆనందోత్సాహాలు.. సంతోషాలతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ క్లబ్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..సంక్రాంతి వేడుకల్లో పతంగుల్ని ఎగురవేయడం మన సంస్కృతిలో భాగమన్నారు. ఆశలు,ఆశయాలు సాధించేందుకు అకాశమే హద్దుగా దూసుకెళ్లేలా ప్రయత్నించి విజయతీరాలకు చేరాలని పతంగులు మనకు నేర్పిస్తాయన్నారు.

– బంజారాహిల్స్,జనవరి 12

విద్యార్థులు లక్షసాధనకు కష్టపడాలి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 12: విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కష్టపడాలని వాలంతరీ రిసెర్చ్ సెంటర్ డైరెక్టర్ నాగేందర్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మధుబన్ కాలనీలోని ఓ ప్రవేట్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము తయారు చేసిన పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శనను తల్లిదండ్రులు, విద్యార్థులు సందర్శించి వాటి ప్రాముఖ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగేందర్ పాల్గొని విజ్ఞాన ప్రదర్శనశాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు. తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ శాస్త్రవేతలుగా లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మధుసుదన్, డైరెక్టర్ శ్రీహరి, ప్రిన్సిపల్ రచన పటేల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధుబన్ కాలనీలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనను పరిశీలిస్తున్న వాలంతరీ రిసెర్చ్ సెంటర్ డైరెక్టర్ నాగేందర్ తదితరులు

అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాజేంద్రనగర్ మండల సీఐటీయూ కార్యదర్శి వెంకటయ్య

ఉడ్డెంగడ్డ వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ మండల సీఐటీయూ కార్యదర్శి వెంకటయ్య

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 12: రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజేంద్రనగర్ మండల సీఐటీయూ కార్యదర్శి వెంకటయ్య కోరారు. ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉడ్డెంగడ్డ రైల్వేస్టేషన్ ప్రాంతంలో సీఐటీయూ మండల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డాల వద్ద షెడ్లు ఏర్పాటు చేయాలని, బాత్‌రూమ్‌లను నిర్మించాలన్నారు. అడ్డాల వద్ద సరైన వసతులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతన ఇన్సూరెన్స్ కార్డులు అందించాలని, అనేక మంది కార్మికులు భవన నిర్మాణంలో పని చేస్తూ చనిపోతున్నారని వారికి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. రేషన్ కార్డు లేకుండానే భవన నిర్మాణ కార్మికులకు ఆధార్ కార్డు మీదనే ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక...

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉడ్డెంగడ్డ రైల్వేస్టేషన్ ప్రాంతంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.కాశమాన్, ఉపాధ్యక్షులుగా అర్జున్‌దాస్, కార్యదర్శిగా మహరాజ్, కోశాధికారిగా అస్లాం, సహాయ కార్యదర్శిగా ఎండీ రఫీ, కమిటీ సభ్యులుగా పది మంది మొత్తం 14 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

బలహీన వర్గాల సంక్షేమం కోసం పీజేఆర్ కృషి

హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి

హిమాయత్‌నగర్,జనవరి12: బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం మాజీ సీఎల్పీ నేత దివంగత పి.జనార్దన్‌రెడ్డి కృషి చేశారని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి తెలిపారు.జనార్దన్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆదివారం హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో పీజేఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్‌లను పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సయ్యద్ జావీద్, దిలీప్‌రాజ్‌రెడ్డి, కమల,తోట శివ,సైదు,తాజ్,అరుణ్ పాల్గొన్నారు.

యువతకు క్రీడలు అవసరం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

శంషాబాద్ రూరల్: మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో రెండు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. గెలుపొందిన టీమ్‌కు రూ.10 వేల నగదుతో పాటు బహుమతి అందజేశారు. రన్నర్‌గా నిలిచిన టీమ్‌కు రూ.3వేల నగదుతో పాటు బహుమతి అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... యువతకు క్రీడలు ఎంతో అవసరమని వివరించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దండుఇస్తారి, సిద్ధేశ్వర్, బాల్‌రాజ్‌గౌడ్, మల్లికార్జున్, ప్రభాకర్‌గౌడ్, వెంకటేశ్‌ముదిరాజ్, వీరచారి, బ్యాగరి జగన్, సిద్ధయ్య, మైలారంరాజు, చంద్రశేఖర్,సిద్ధుఖ్‌బాయిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మానసిక రుగ్మతులను రూపు మాపేందుకు

సైకాలజిస్టులు కృషి చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో డైలీని ఆవిష్కరిస్తున్న రాంచందర్

హిమాయత్‌నగర్: సమాజంలో నెలకొన్న మానసిక రుగ్మతులను రూపు మాపేందుకు సైకాలజిస్టుల సేవలు అవసరమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ అన్నారు.ఆదివారం హిమా యత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో అసోసియేషన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు మానసిక ఆరోగ్యంగా ఉంటే నే సుఖమయ జీవనం సాగించవచ్చని తెలిపారు. పెరుగుతున్న ఒత్తిడి వల్ల యువత అర్ధాంతరంగా జీవితాన్ని ముగించుకుంటున్నారని,వాటిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అసోసి యేషన్ ముద్రించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.సుధాకర్,ఉమర్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు రాజు, వనజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు

పెయింటింగ్ పోటీల్లో పాల్గొని సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

బేగంపేట్, జనవరి 12: చిత్రలేఖనం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తుందని వాల్ హార్ట్ పెయింటింగ్స్ డ్రాయింగ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం బేగంపేట్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పెయింటింగ్ చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సరికొత్త ఆలోచనలు, ప్రయోగాలు చేయడానికి, వారిలో ఆత్మ విశ్వాసం పరిశీలన నైపుణ్యాలు పెంచుతాయని నిర్వాహకులు శశిధర్‌రెడ్డి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు వివిధ విభాగాల్లో బహుమతులు అందజేశారు.

అన్నదానం

బన్సీలాల్‌పేట్, జనవరి 12: పద్మారావు నగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు ఓ.పావని నిరాశ్రయుల కోసం ఆదివారం 268వ అన్నదానం నిర్వహించారు. సభ్యులు అఖిల్, ఇర్ఫాన్, హరీశ్, నేహా అన్సారి పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ ప్రారంభానికి ఆహ్వానం

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా ఈ నెల 17న హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజ రు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహను కలిసి ఆహ్వానించారు. యశోద దవాఖాన మెడికల్ డైరెక్టర్ డాక్టర్ లింగయ్య, ఎగ్జిబిషన్ సొసైటీ స భ్యులు డాక్టర్ వంశీ తిలక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట ప్రసాద్‌రెడ్డి ఉన్నారు. – అబిడ్స్, జనవరి 12

యువతకు స్ఫూర్తి 'స్వామి వివేకానందుడు'

వెంగళరావునగర్: స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి

వెంగళరావునగర్, జనవరి 12 :స్వామి వివేకానంద భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దిశదశలా చాటిన చైతన్యమూర్తి అని కన్జూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం కల్యాణ్ నగర్ వెంటర్-3 కూడలి వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి యూత్ అసోసియేషన్ సభ్యులతో కిలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు వినోద్ కుమార్,నాగరాజు,రాజు,కుటుంబరావు,విజయ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

సమైక్య భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఖైరతాబాద్ : సమైక్య భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ తుమ్మలబస్తీలోని సమైక్య భవన్‌లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్దగల వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య భారతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రావు, టీడీపీ నేత బాలాజీ గోస్వామి, అసోసియేషన్ సభ్యులు సాదక్ అలీ, బాలకృష్ణ, కె. రూపేష్, మాధవ్, మల్లెల వెంకట్, తోఫిక్, ముస్తఫా, హరితేజ, లోహిత్ కుమార్, రియాజ్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..

మైలార్‌దేవ్‌పల్లి: రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలోని శ్రీ గాయత్రీ పొదుపు సంఘం ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ వివేకానందుడు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికతవైపు నడిచి యువతను సన్మార్గంలో నడవాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, శ్రీనివాస్, సంతోష్, గణమ్మ, భిక్షపతి, రాజు, లక్ష్మణ్, లీలా, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలిపురంలో...

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, కాశిగారి యాదగిరి, ప్రేమ్ గౌడ్, మునగపాటి వెంకటేర్లు, వెంకటేష్, యంజాల శేఖర్, కృష్ణారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, ఖలీల్, యేసు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ డివిజన్‌లో స్వామి వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కర్నాటి నాగేశ్వర్ రావు, బాలాజీ గోస్వామి, సాదక్ అలీ, బాలకృష్ణ, రూపేష్ తదితరులు

యువజనుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

హిమాయత్‌నగర్: యువతకు సరైన విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పి ంచడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ,నగర కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ విమర్శించారు.స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు షేక్ మహమూద్, హేమంత్ కుమార్, వంశీ, అరుణ్, ప్రభాకర్‌రెడ్డి, చెట్టుకింది శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

ఆదర్శ్ కాలనీలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నవ యువ యూత్ క్లబ్ సభ్యులు

జూబ్లీహిల్స్,జనవరి12: తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలను తెలిపే గొప్ప పండుగ సంక్రాంతి పర్వదినమని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మకర సంక్రాంతి పండుగ సందర్భంగా కార్పొరేటర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌పీఆర్ హిల్స్ మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి ముగ్గుల పోటీలలో ప్రథమ విజేత నాగవేణి, ద్వితీయ విజేతగా సరిత, తృతీయ బహుమతిగా ఉమాశ్రీతో పాటు మరో నాలుగు బహుమతులు గెల్చుకున్న శివరాణి, బి.లక్ష్మి, లౌక్య, దీక్షితలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలిపురంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఎస్పీఆర్ మైదానంలో..ముగ్గుల పోటీలు

రహ్మత్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ మైదానంలో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

PUBLIC NOTICE

Under the instructions of my client, this public notice is issued to General public, Banks and Financial Institutions by M/s. R.N. DEVELOPERS Represented by its Managing Director Sri Rohit Kumar Nayak S/o. Bhimasen Nayak had entered into Development and Marketing agreement with (1) Meena Toshniwal, W/o. Narsing Das Toshniwal, (2) Toshniwal Pratibha W/o. Abishek Toshniwal, (3) Narsing Das Toshniwal, Son of Satyanarayana, R/o. H.No. 6-3-24/4/A, Flat No. 5B, Mauthi Heights, Road No. 1, Sakshi Paper, Banjara Hills, Khairatabad, Hyderabad, Telangana State-500034. and (4) Annavarapu Soudiya D/o. Annavarapu Ratna Chandra Sekhar, R/o. 410, Vasavi Bhuvana Apartments, Srinagar Colony, Behind Nikhil hospitals, Khairatabad, Hyderabad. Telangana State-500073 ((1) TO (4) ARE PARTIES Put on Notice) Development and Marketing agreement was executed by (1) to (4) Names Mentioned as Above for total land admeasuring Ac.10-03Gts., Situated at Chinna Kistapur Village, Kukunoorpally Mandal, Siddipet District under Chinna Kistapur Village, Kukunoorpally Mandal, Siddipet District Under Chinna Kistapur Gram Panchayat on 22 nd March, 2023 Total Development of venture is Completed and Balance of Development Amount Rs.1,90,00,000/- (Rupees One Crore Ninety Lakhs only), along with a refundable deposit of Rs 50,00,000/-(Rupees Fifty Lakhs only) sum total of Rs.2,40,00,000 (Rupees Two Crores Forty lakhs only) amount is due from your end. Detailed Personal Notice is also served to you on your addresses of Communication, failing to pay above Due Amount within 7 days from the date of receipt of Personal Notice /Paper Publication by you, my client reserves the right to approach the competent Civil as well as the Criminal Courts of law and agitate the issue legally arising by you towards my client and hold you liable and responsible for all costs and consequences arising thereof.

Sd/- **M. SHIIVA KUMAR**
R. VIJAYA BHASKER
Advocates
Off at: # 1-8-161/7, Prenderghast Road,Paradise, Secunderabad– 500 003.
Mobile : 988 540 9686.